# పన్నులు వసూలు చేస్తున్నప్పుడు..
# ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి-ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** కందుకూరు మున్సిపాలిటీలోని రెండవ రోజు 13వ వార్డు బండపాలెం,రామ్‌నగర్, ఆనందపురం రోడ్డు. 14వ వార్డు శ్రీనగర్‌కాలనీ,16వ వార్డు అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్,ముళ్ళ పాలెం ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పర్యటించారు.మున్సిపల్ కమిషనర్ అనూష,పార్టీ నేతలతో కలిసి ఆయా వార్డుల్లో ప్రతిరోడ్డు,ప్రతి కాలువను నిశితంగా పరిశీలించారు.

కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం, కాలువలపై ఆక్రమణలు,మరికొన్నిచోట్ల కాలువలు పూడిపోవడాన్ని ఎమ్మెల్యే గమనించి అధికారులపై మండిపడ్డారు. ఉద్యోగాలు ఇలాగేనా చేసేది ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా.. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, సౌకర్యాలు కల్పించాలి కదా ! అంటూ క్లాస్ తీసుకున్నారు.

ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడుతున్న సందర్భాల్లో పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు సరిగా లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని కాలువలు నెలకొకసారి కూడా శుభ్రం చేయడం లేదన్నారు.దీంతో స్థానికుల ఎదుటే,అధి, కారులను ఎమ్మెల్యే నిలదీశారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి,కనీసం 10రోజులకు ఒకసారి ప్రతి కాలువ శుభ్రం చేయాలని సూచించారు. పలుచోట్ల కాలువలపై మెట్లు,బంకులు,ఇతర నిర్మాణాలను గమనించిన నాగేశ్వరరావు వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు.ఒకవైపు కాలువలు ఆక్రమించడమే కాకుండా,వ్యర్థాలన్నీ అందులో పారబోస్తే ఎలా.. మున్సిపాలిటీ సుందరంగా ఉండాలంటే మీరందరూ తప్పక సహకరించాలని అని ఆక్రమణదారులను ఎమ్మెల్యే సున్నితంగా మందలించారు.

16వ వార్డు అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్, ముళ్లపాలెం,సిపాయిపాలెం ప్రాంతాల్లో చాలా ఏళ్ల క్రితం నిర్మించిన సైడ్ కాలువలు, ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి.పైగా ఇటుకలతో నిర్మాణం వల్ల చాలాచోట్ల దెబ్బతిని మురికి నీరు నిల్వ ఉంటుంది.





రోడ్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్నాయి. వీటిన్నిటిని పరిశీలించి, వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కమిషనర్‌ను ఆదేశించారు.

ఎమ్మెల్యే వెంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,వార్డు అధ్యక్షులు ఖలీల్, యల్లంటి మాల్యాద్రి,మోసంగి ప్రసాద్, పరిటాల రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి వడ్డెళ్ళ రవిచంద్ర,పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీను,రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను,నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు పులినాగరాజు,తలతోటి మస్తాన్,కోటపూరి శ్రీను,జక్కుల రవీంద్ర,శ్రావణ్, బాషా,అబ్దుల్లా, సుభాని,షకీల్,మునాఫ్,కాకుమాని మాల్యాద్రి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన కందుకూరు పట్టణంలోని సాయిబాబా ఐఐటి-జేఈఈ, నీట్ అకాడమీ విద్యార్థులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అభినందించారు.మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను దాసరి రేణుక వెంకటలక్ష్మి,ముచ్చుగోపీనాథ్ 466 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం పరీక్షల్లో జజ్జారపులక్ష్మి 1000కి గాను 991 మార్కులు సాధించింది. స్థానిక టీడీపీ కార్యాలయంలో విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి,సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ గొర్రెపాటి రామారావు,కరస్పాండెంట్ గుంటూరు శ్రీనివాసులు, డైరెక్టర్ శ్రీనివాసరావు,అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టిన ప్రకాశం జిల్లా పోలీసులు





**కందుకూరు శిఖర జనసాక్షి:** నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు కందుకూరు సీఐ అన్వర్ బాషా తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ,నేరనియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సూచనలతో కందుకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ ఎస్సై నాగరాజు,కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణ,ఉలవపాడు ఎస్సై సుబ్బారావు,స్పెషల్ పార్టీ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కందుకూరు పట్టణంలో గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలు,బస్టాండ్‌లలో పోలీసుల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానిత ప్రదేశాలు,అనుమానిత వ్యక్తుల గృహాలు,పార్సెల్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు.గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తనిఖీలు కూడా నిర్వహించారు.అదే విధంగా ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండు,ముఖ్య కూడళ్ల వద్ద తనిఖీలు నిర్వహించి,అక్కడ ఉన్న అనుమానిత వ్యక్తులు,వస్తు వులను పరిశీలించారు.అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి,వారి వేలి ముద్రలను ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.అలాగే పట్టణంలోని లాడ్జీలను తనిఖీ చేశారు.లాడ్జి యజమానులకు బసచేసే వ్యక్తు ల ఆధార్ కార్డులు,ఇతర వివరాలను నమోదు చేసే విధంగా సరైన రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు.రికార్డులు నిర్వహించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా గదులు ఇవ్వ రాదని,అనుమానాస్పద వ్యక్తులు బస చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం కందుకూరు పట్టణానికి వచ్చే ప్రధాన మార్గాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి,హెల్మెట్ లేకుండా లేదా సరైన పత్రాలు లేని వాహనదారులపై చర్యలు తీసుకొని రూ 25,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కందుకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అన్వర్‌బాషా మాట్టాడుతూ కందుకూరు పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినప్పుడు లేదా ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు,డయల్-112 సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సాధ్యమైనంత వరకు అందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని ప్రజలకు తెలియజేశారు.చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్టపర మైన చర్యలు తప్పవని హచ్చరించారు.రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం స్థానాలకు చేరాలని తెలియజేశారు.



Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.